

● రోడ్డుపైనే తాగుడు

కేపీహెచ్‌బీలో మద్యం బాబులతో జనం హడలెత్తిపోతున్నారు. కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లోని వైన్స్ వద్ద ఆదివారం పట్ట పగలు బైకులు, ఆటోలు రోడ్డుపైనే ఆపి అందులోనే మద్యం తాగుతున్నారు. ఆటుగా రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎక్సైజ్, పోలీస్, జీహెచ్‌ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. సంబంధిత శాఖల అధికారులు మద్యం దుకాణదారులకే మద్దతుగా నిలుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. **- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి)**



ధనార్జనే ధ్యేయం!



మద్యం షాపు ఏర్పాటు చేయొద్దంటూ ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ప్రజలు (ఫైల్)

- కేపీహెచ్‌బీలో మరో మద్యం షాపు ఏర్పాటుకు ప్రయత్నాలు
- మద్యంప్రియుల ఆగడాలతో ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- నిరసనలు తెలిపినా పట్టించుకోని అధికారులు
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన కేపీహెచ్‌బీ కాలనీ మద్యం బాబుల నుంచి విముక్తి కోసం వేడుకుంటుంది. జనావాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దని స్థానిక ప్రజలు ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపినా అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో పగలు, రాత్రి అన్న తేడా లేకుండా భయభయంగా జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇప్పటికే ఎనిమిది.. తాజాగా మరొకటి..

ఇప్పటికే కేపీహెచ్‌బీలో ఎనిమిది మద్యం షాపులు ఉండగా డిసెంబరు 1 నుంచి మరో షాపు ఏర్పాటుకు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో తొమ్మిది షాపులు కొలువు దీరనున్నాయి. కేపీహెచ్‌బీ మూడోఫేజ్ పోచమ్మ టెంపుల్, ఎంఐజీ గృహాల మధ్యలో ఉన్న రెండు దుకాణాల వల్ల పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలు నరకయాతన అనుభవిస్తున్నాయి. మద్యం దుకాణాల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించినా బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యాపారులకు పోలీసులు అండగా నిలిచారన్న విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గతంలో ఉన్న రూ.2లక్షల నాన్ రిఫండబుల్‌ను రూ.3లక్షలకు పెంచినా కేపీహెచ్‌బీలో మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు పోటీపడ్డారు.

మహిళలు, చిన్నారులకు తీవ్ర ఇబ్బందులు..

ఇప్పటికే వసంతనగర్ టూ గోకుల్ ఫ్లాట్స్, గోకుల్ చౌరస్తా నుంచి నెక్సస్ మాల్ చౌరస్తాకు వచ్చే ఆరోఫేజ్, ఏడోఫేజ్, హఫీజ్‌పేట్ రోడ్డు గోపాల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల వల్ల మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగి అర్ధరాత్రి వరకు గొడవలు, కొట్లాటలు నిత్యకృత్యమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం తాగుతూ అలజడి సృష్టిస్తున్నారు. ఇక తాజాగా శిల్పా ఎవెన్యూ కాలనీ సమీపంలో మరో కొత్త దుకాణం తెరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని ఆ కాలనీ అసోసియేషన్ కార్యదర్శి డి.ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ ఏర్పాటు చేస్తే స్థానిక నివాసితులు, పార్కుకు వచ్చే పిల్లలు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడతారని బాలానగర్‌లోని ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రజల సమస్యలు పట్టవా?

మద్యం దుకాణాల వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడం ఏమో కానీ సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి మరోసారి తీసేస్తామనే హామీ కాస్త నీటి మూటలుగానే మిగులుతోంది. పదేళ్ల క్రితం పోచమ్మ టెంపుల్, ఎనిమిదేళ్ల క్రితం ఏడోఫేజ్, ఆరేళ్ల క్రితం ఎంఐజీ నివాసాల మధ్య ఏర్పాటు చేసినప్పుడు ఇలాంటి మాటలే వినిపించాయి. శిల్పా ఎవెన్యూ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటుతో కొత్త సమస్యలు తలెత్తుతాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

నేడు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకొని డిసెంబరు 1న అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) కూకట్‌పల్లి శాఖ నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉదయం 7 గంటలకు రెమెడీ హాస్పిటల్ చౌరస్తా వద్ద ప్రారంభమై జాతీయ రహదారి మీదుగా రోడ్డు నంబర్-1 గాంధీ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు, హాస్పిటల్ ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● కాంగ్రెస్ నేత బండి రమేష్



గాయత్రీ నగర్‌లో పర్యటిస్తున్న బండి రమేష్

అల్లాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ అల్లాపూర్ డివిజన్‌లో 'బస్తీ బాట' నిర్వహించారు. గాయత్రీ నగర్ కాలనీ, అల్లాపూర్ ప్రధాన రహదారిలో పర్యటించి ప్రజల ఫిర్యాదులను ఆలకించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యల గురించి ప్రజలు ఆయనకు వివరించారు. ప్రధానంగా అల్లాపూర్ ప్రధాన రహదారిలోని నాలా బ్రిడ్జిని విస్తరించాలని, గాయత్రి నగర్ నుంచి అప్రోచ్ రోడ్డు సరిగా లేనందున 40 ఫీట్ల రోడ్డును అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ల రోడ్డుతో అనుసంధానించేందుకు కృషి చేయాలని కోరారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొయినుద్దీన్, సీనియర్ నేత దేవరింటి మస్తాన్ రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, సుంకన్న, కనకయ్య, గోపాల్, సతీష్, ప్రకాష్, నరసింహ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 25, వంకాయ 35, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 50, కాకరకాయ 32, బీరకాయ 28, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 26, చిక్కుడుకాయ 45, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 25, కీర 16, దోసకాయ 26, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 37, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 20-25, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



మహాపడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు, బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప నామస్మరణలతో కేపీహెచ్‌బీ వన్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీ మారుమోగింది. స్థానికులు ఏర్పాటు చేసిన అయ్యప్ప మహాపడిపూజను శనివారం రాత్రి అరుణ్ గురుస్వామి చేతుల మీదుగా వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారులతో పాటు భక్తజనం అధిక సంఖ్యలో హాజరయ్యారు. వేద మంత్రోచ్చరణాలు, దీపారాధన, పుష్పాలంకరణతో అయ్యప్ప పడిపూజ జరిగింది. టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు హాజరయ్యారు. సనాతన ధర్మం కోసం, ప్రజల్లో భక్తిభావాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

నల్లచెరువు అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు

కూకట్‌పల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో ఉన్న నల్లచెరువుతో పాటు నియోజకవర్గంలో ఉన్న మరికొన్ని చెరువులను హైడ్రా అధికారులు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఆదివారం కూకట్‌పల్లిలో హైడ్రా అభివృద్ధి చేస్తున్న నల్ల చెరువు పనులను కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ప్రాంత వాసుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఐడీఎల్ చెరువుతో పాటు మరికొన్ని చెరువులు అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. గతంలోనే నల్లచెరువును రూ.50 కోట్లతో అభివృద్ధి చేయడంతో పాటు ఎస్టీపీ మంజూరు చేశామన్నారు. 7 ఎకరాల 23గుంటలు నల్ల చెరువుకుకి సంబంధించిన ప్రభుత్వ స్థలం కాగా, మిగతా 20కిపైగా ఎకరాల భూములు స్థానికులవేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారికి టీడీఆర్ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కృషి..

కూకట్‌పల్లిలోని ప్రకాశ్‌నగర్‌లో ఉన్న ఎస్సీ కుటుంబాలకు చెందిన భూముల విషయంలో నష్టపరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ప్రకాశ్‌నగర్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ట్రక్‌పార్కు వేలంపై పునరాలోచించాలి..

కూకట్‌పల్లిలోని ట్రక్‌పార్క్ స్థలాల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి పునరాలోచించాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు. ట్రక్‌పార్కు సమీపంలో దేశంలోనే అతిపెద్ద మాల్ రాబోతుందని, అక్కడే మెట్రోస్టేషన్ ఉందన్నారు. అన్ని వసతులు ఉన్న స్థలాన్ని కూకట్‌పల్లి వాసులకు ఉపయోగపడేలా క్రికెట్ స్టేడియం, పార్కులు, ప్రజా అవసరాల కోసం కేటాయించాలని కోరారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై యువకుడి దాడి

చలానా విధించి, సెల్‌ఫోన్ లాక్కున్నాడని దౌర్జన్యం



కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన భరత్

దిల్‌సుఖ్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన యువకున్ని సరూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పోలీసుల వివరాల ప్రకారం.. భరత్ అనే యువకుడు ఈ నెల 26వ తేదీన ఎల్‌బీనగర్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు బైక్‌పై వెళ్తున్నాడు. అయితే డ్రైవింగ్ చేస్తున్న భరత్ హెల్మెట్ ధరించకపోవడంతో కొత్తపేట చౌరస్తాలోని ట్రాఫిక్ సిగ్నల్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎల్‌బీనగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ అప్పారావు బైక్‌ను ఆపాడు. హెల్మెట్ ధరించకపోవడం ట్రాఫిక్ ఉల్లంఘన కింద వస్తుందని చలానా విధించాడు. బైక్ తాళాలు, సెల్‌ఫోన్ తీసుకోవడంతో కొద్దిసేపు వారిద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం వెళ్లిపోయిన భరత్ 15 నిమిషాల తరువాత తిరిగి వచ్చి కానిస్టేబుల్ అప్పారావుపై దాడికి దిగాడు. రాయితో దాడి చేయడంతో పాటు, కానిస్టేబుల్ చేతిలో ఉన్న టాబ్లెట్‌ను కూడా ధ్వంసం చేశాడు. దాడి చేసి వెళ్లిపోతున్న భరత్‌ను అక్కడే ఉన్న మరో కానిస్టేబుల్, స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



మహాసభకు హాజరైన అసోసియేషన్ నాయకులు

భెల్‌కాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం సాగిస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నారాయణరెడ్డి అన్నారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం సంగారెడ్డి జిల్లా శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, వృద్ధులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన మేరకు పెన్షనర్ల సమస్యలను పరిష్కరించలేదన్నారు. కరువు భత్యం మంజూరు చేయలేదని, పీఆర్‌సీని అమలు చేయలేదని, బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లను ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సభకు హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ.. పెన్షనర్ల హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో తమ సహకారం ఉంటుందన్నారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర జేఏసీ హైదరాబాద్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ నారాయణ గుప్తా, జిల్లా అధ్యక్షుడు వైకుంఠరావు, ప్రధాన కార్యదర్శి రామారావు తదితరులు మాట్లాడారు.

చెరువు పరిసరాల్లో వ్యర్థాల తొలగింపు



గుర్నాధం చెరువు పరిసరాల్లో వ్యర్థాల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు

మియాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ గుర్నాధం చెరువు పరిసర ప్రాంతాల్లో చేపట్టిన వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్నాధం చెరువు చుట్టూ ఉన్న ముళ్ల చెట్లు, ఇతర వ్యర్థాలను కాలనీవాసులు, యువత ముందుకు వచ్చి శుభ్రం చేయడం మంచి విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల సంరక్షణ కోసం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా మనకు సమీపంలో ఉన్న చెరువులను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు.

చెరువులు, కుంటలను మన జీవితంలో భాగంగా చూసినప్పుడు మాత్రమే వాటి పరిరక్షణ సాధ్యమవుతుందని కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులు, పరిసర ప్రాంత కాలనీల ప్రజలు, వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జలమండలి అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జలమండలి ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ అధికారుల సమాచారం. తాగునీటి సరఫరాతో పాటు భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఏమి ఉన్నా అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి పరిష్కారం కోరవచ్చు. సంబంధిత సెక్షన్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్‌లు స్పందించకుంటే జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్‌ను 8790729993 నంబర్‌లో సంప్రదించవచ్చు.

కూకట్‌పల్లి సబ్ డివిజన్-1	
కూకట్‌పల్లి సెక్షన్ మేనేజర్ డి.సతీష్ కుమార్	7995660980
భాగ్యనగర్ సెక్షన్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్	9154866652
వివేకానందనగర్ సెక్షన్ మేనేజర్ కె.జాన్సీ	9154866654
ఎల్లమ్మబండ సెక్షన్ మేనేజర్ కె.జాన్సీ	9154866654
డిప్యూటీ జనరల్ మేనేజర్ శివకుమార్	9989995270
భరతినగర్ సబ్ డివిజన్-2	
మూసాపేట్ సెక్షన్ మేనేజర్ సలోమి	7331185774
భరతినగర్ సెక్షన్ మేనేజర్ సయ్యద్ అబ్దుల్ జాకీ	9989999220
మోతీనగర్ సెక్షన్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్	9154866652
గాయత్రీనగర్ సెక్షన్ మేనేజర్ పి.అన్వైత్ కుమార్	8790011922
డిప్యూటీ జనరల్ మేనేజర్ శివకుమార్	9989995270
కేపీహెచ్‌బీ సబ్ డివిజన్-3	
బాలానగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.అనిల్ కుమార్	9154866650
కేపీహెచ్‌బీ సెక్షన్ మేనేజర్ పి. శ్రీకాంత్‌రెడ్డి	9154297408
బాలాజీనగర్ సెక్షన్ మేనేజర్ ఎం.వైష్ణవి	9154866651
హస్మత్‌పేట్ సెక్షన్ మేనేజర్ యాదయ్య	9154297400
డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎండీ శంషేర్	9989992496

చెరువులో గుర్తుతెలియని మహిళ మృతదేహం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉషాముళ్లపూడి హాస్పిటల్ రోడ్డులోని ఎల్లమ్మ చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో నీటిలో శవం తేలాడుతూ ఉన్నట్లు స్థానికులు కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బయటకు తీశారు. 40-45 సంవత్సరాల మహిళ వారం క్రితం చనిపోయి ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. సదరు మహిళ వివరాలు తెలిస్తే కూకట్‌పల్లి పీఎస్‌లో సంప్రదించాలని ఎస్‌హెచ్‌వో సుబ్బారావు కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లేబర్ కోడ్‌ల రద్దుకు దేశవ్యాప్త ఉద్యమం

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య



సభలో మాట్లాడుతున్న వీరయ్య

భెల్‌కాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను రద్దు చేయకుంటే జాతీయ స్థాయిలో ఉద్యమం తప్పదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య హెచ్చరించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో ఆదివారం సీఐటీయూ బీహెచ్‌ఈఎల్ శాఖ ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌లపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే కేంద్రం లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. పరిశ్రమలను ప్రైవేటీకరణ చేసి, కార్మిక వర్గాన్ని ఆయా సంస్థలకు బానిసలుగా మార్చేందుకు కేంద్రం లేబర్ కోడ్లను రూపొందించిందని ఆరోపించారు. వాటిని రద్దు చేసే వరకూ పోరాటం సాగించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నూతన లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు తమ హక్కులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి రాజయ్య, బీహెచ్‌ఈఎల్ సీఐటీయూ నాయకులు పెంటయ్య, నాగులు, భాషా, శ్రీనివాస్, రమేష్, ప్రభాకర్, వీరేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కాలిఫోర్నియా నుంచి వచ్చిన భరతనాట్య కళాకారుడు వివేక్ రామనన్ అలరిప్పు, వర్ణం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. అదే విధంగా అతుల్య ఆర్ట్స్ అకాడమీ లక్ష్మీదుర్గ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా పుష్పాంజలి, మూషికవాహన, అలివేలు మంగ, నటేశకౌతం, తాండవ నృత్యకరి, మండూక శబ్దం, జనుత శబ్దం తదితర అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. సోనాలిక, ప్రణవి, తపన, వేద, హరిణి, జాహ్నవి, లహరి, ఆద్య, లాస్య, శాన్వి, మోక్ష, ఆరాధ్య, శ్రుతికలు తమ నర్తనతో అలరించారు.

హైటెక్‌సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి)





నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు



గుర్నాధం చెరువు పరిసరాల్లో వ్యర్థాల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

చెరువు పరిసరాల్లో వ్యర్థాల తొలగింపు

మియాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ గుర్నాధం చెరువు పరిసర ప్రాంతాల్లో చేపట్టిన వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్నాధం చెరువు చుట్టూ ఉన్న ముళ్ల చెట్లు, ఇతర వ్యర్థాలను కాలనీవాసులు, యువత ముందుకు వచ్చి శుభ్రం చేయడం మంచి విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల సంరక్షణ కోసం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా మనకు సమీపంలో ఉన్న చెరువులను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. చెరువులు, కుంటలను మన జీవితంలో భాగంగా చూసినప్పుడు మాత్రమే వాటి పరిరక్షణ సాధ్యమవుతుందని కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులు, పరిసర ప్రాంత కాలనీల ప్రజలు, వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

చందానగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ అన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడానికి ప్రజావాణి చక్కటి వేదిక అన్నారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.



పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

రాయదుర్గం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి గ్రామంలోని దేవునిగుట్టపై పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ చేసి ఏనిమిదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకం నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు రవీంద్రప్రసాద్ దూబే, కోశాధికారి కె.నర్సింహ, కార్యదర్శి నర్సింగ్‌రావు, తలారి పద్మ, అరుణ పాల్గొన్నారు.



అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఫర్నిచర్

అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లో అగ్నిప్రమాదం

రాయదుర్గం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. 4వ అంతస్తులోని ఫ్లాట్ నంబర్ 402లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో స్వల్ప ఆస్తినష్టం జరిగింది. ఎలాంటి ప్రాణహాని జరగలేదని, పూజదీపం సోఫా మీద పడడంతో అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

హైటెక్‌సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కాలిఫోర్నియా నుంచి వచ్చిన భరతనాట్య కళాకారుడు వివేక్ రామనన్ అలరిప్పు, వర్ణం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. అదే విధంగా అతుల్య ఆర్ట్స్ అకాడమీ లక్ష్మీదుర్గ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా పుష్పాంజలి, మూషికవాహన, అలివేలు మంగ, నటేశకౌతం, తాండవ నృత్యకరి, మండూక శబ్దం, జనుత శబ్దం తదితర అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. సోనాలిక, ప్రణవి, తపన, వేద, హరిణి, జాహ్నవి, లహరి, అద్య, లాస్య, శాన్వి, మోక్ష, ఆరాధ్య, శ్రుతికలు తమ నర్తనతో అలరించారు.



గాయత్రీ నగర్‌లో పర్యటిస్తున్న బండి రమేష్

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి: బండి రమేష్

అల్లాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ అల్లాపూర్ డివిజన్‌లో 'బస్తీ బాట' నిర్వహించారు. గాయత్రీ నగర్ కాలనీ, అల్లాపూర్ ప్రధాన రహదారిలో పర్యటించి ప్రజల ఫిర్యాదులను ఆలకించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యల గురించి ప్రజలు ఆయనకు వివరించారు. ప్రధానంగా అల్లాపూర్ ప్రధాన రహదారిలోని నాలా బ్రిడ్జిని విస్తరించాలని, గాయత్రి నగర్ నుంచి అప్రోచ్ రోడ్డు సరిగా లేనందున 40 ఫీట్ల రోడ్డును అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ల రోడ్డుతో అనుసంధానించేందుకు కృషి చేయాలని కోరారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోయినుద్దీన్, సీనియర్ నేత దేవరింటి మస్తాన్ రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, సుంకన్న, కనకయ్య, గోపాల్, సతీష్, ప్రకాష్, నరసింహ పాల్గొన్నారు.

నిద్రావస్థలో నిఘా నేత్రాలు

- భెల్ ఎంఐజీకాలనీలో పనిచేయని సీసీ కెమెరాలు
- రూ.7.5లక్షల వ్యయంతో గతంలో ఏర్పాటు
- నిర్వహణ లోపంతో ఆర్నెళ్లకే పనిచేయని వైనం
- పట్టించుకోని సొసైటీ సభ్యులు
- నిధులు వృథా చేశారంటూ ప్రజల ఆగ్రహం

భెల్‌కాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కాలనీలో శాంతిభద్రతలను కాపాడేందుకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిద్రావస్థకు చేరుకున్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని బెల్ ఎంఐజీకాలనీలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా, వాహనాల రాకపోకలతో ప్రధాన, అప్రోచ్ రోడ్లు రద్దీగా మారాయి. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతుండడం, గుర్తుతెలియని వాహనాలు ఢీకొట్టి కాలనీవాసులు ప్రమాదాలకు గురవుతుండడంతో గతంలో సొసైటీ నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. రూ.7.5లక్షల వ్యయంతో కాలనీలో 46 కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రధాన చౌరస్తాలు, రద్దీ ప్రాంతాలు, దేవాలయాల ప్రాంగణాల్లో వీటిని ఏర్పాటు చేసి సొసైటీ కార్యాలయంలో పర్యవేక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం హంగూ ఆర్భాటాల మధ్య 2 ఫిబ్రవరి, 2020లో ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు వాటిని ప్రారంభించారు. అయితే ప్రారంభించిన కొద్ది రోజులకే పర్యవేక్షణ లోపంతో అవి అలంకారప్రాయంగా మారాయి. సొసైటీ నిర్లక్ష్యంతో ఆరు నెలలకే మరమ్మతులకు గురయ్యాయి.



కాలనీ ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

మరమ్మతులు చేయని సంస్థ..

నిబంధనల ప్రకారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే సంస్థ కనీసం ఏడాది పాటు వాటి మరమ్మతుల సౌకర్యాన్ని ఇస్తుంది. అయితే ఎంఐజీ కాలనీలో కెమెరాలు పనిచేయనప్పటికీ వాటిని ఏర్పాటు చేసిన సంస్థతో ఎటువంటి ఒప్పందం చేసుకోకపోవడం, కెమెరాలను ఏర్పాటు చేసిన సంస్థకు పూర్వానుభవం లేకపోవడంతో సొసైటీ కమిటీ సభ్యులు మౌనం వహించారు. తదనంతరం కరోనా రావడం, సొసైటీ కార్యాలయం మూతపడడం, కమిటీ సభ్యుల కాలపరిమితి ముగియడంతో కెమెరాల నిర్వహణపై పట్టించుకునే వారు కరువయ్యారు. మరోవైపు పలు ప్రాంతాల్లో కెమెరాలు, వైర్లు చోరీకి గురయ్యాయి. అనుమానిత వ్యక్తులు, దొంగలను గుర్తించడం, శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి వీటిని ఏర్పాటు చేస్తే నిరుపయోగంగా మారి స్తంభాలకు వేలాడుతూ కనిపిస్తున్నాయి. సొసైటీ నిధులు వృథా కావడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ డైరెక్టర్ల కాలపరిమితి ఐదేళ్లు కాగా, ప్రతీసారి రెండేళ్లకే సభ్యులు రాజీనామాలు చేయడం, కమిటీ రద్దవుతుండడంతో కాలనీ అభివృద్ధి కుంటుపడింది. కనీసం సీసీ కెమెరాలైనా సక్రమంగా పనిచేసే విధంగా సొసైటీ చర్యలు చేపట్టకపోవడంతో ప్రస్తుతం అవి అలంకారప్రాయంగా మారాయి. ఇప్పటికైనా వాటికి మరమ్మతులు చేసి పార్కులు, పాఠశాలలు, ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, పోలీసు ఉన్నతాధికారులు (ఫైల్)

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

భెల్‌కాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం సాగిస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నారాయణరెడ్డి అన్నారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం సంగారెడ్డి జిల్లా శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, వృద్ధులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన మేరకు పెన్షనర్ల సమస్యలను పరిష్కరించలేదన్నారు. కరువు భత్యం మంజూరు చేయలేదని, పీఆర్‌సీని అమలు చేయలేదని, బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లను ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సభకు హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ.. పెన్షనర్ల హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో తమ సహకారం ఉంటుందన్నారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర జేఏసీ హైదరాబాద్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ నారాయణ గుప్తా, జిల్లా అధ్యక్షుడు వైకుంఠరావు తదితరులు మాట్లాడారు.



మహాసభకు హాజరైన అసోసియేషన్ నాయకులు

లేబర్ కోడ్‌ల రద్దుకు దేశవ్యాప్త ఉద్యమం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య

భెల్‌కాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను రద్దు చేయకుంటే జాతీయ స్థాయిలో ఉద్యమం తప్పదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య హెచ్చరించారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో ఆదివారం సీఐటీయూ బీహెచ్ఈఎల్ శాఖ ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌లపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే కేంద్రం లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. పరిశ్రమలను ప్రైవేటీకరణ చేసి, కార్మిక వర్గాన్ని ఆయా సంస్థలకు బానిసలుగా మార్చేందుకు కేంద్రం లేబర్ కోడ్లను రూపొందించిందని ఆరోపించారు. వాటిని రద్దు చేసే వరకూ పోరాటం సాగించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నూతన లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు తమ హక్కులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి రాజయ్య, బీహెచ్ఈఎల్ సీఐటీయూ నాయకులు పెంటయ్య, నాగులు, భాషా, శ్రీనివాస్, రమేష్, ప్రభాకర్, వీరేంరావు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న వీరయ్య

నల్లచెరువు అభివృద్ధి పనుల పరిశీలన

కూకట్‌పల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో ఉన్న నల్లచెరువుతో పాటు నియోజకవర్గంలో ఉన్న మరికొన్ని చెరువులను హైడ్రా అధికారులు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఆదివారం కూకట్‌పల్లిలో హైడ్రా అభివృద్ధి చేస్తున్న నల్లచెరువు పనులను కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ప్రాంతవాసుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఐడీఎల్ చెరువుతో పాటు మరికొన్ని చెరువులు అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. గతంలోనే నల్లచెరువును రూ.50 కోట్లతో అభివృద్ధి చేయడంతో పాటు ఎస్టీపీ మంజూరు చేశామన్నారు. 7 ఎకరాల 23గుంటలు నల్ల చెరువుకుకి సంబంధించిన ప్రభుత్వ స్థలం కాగా, మిగతా 20కిపైగా ఎకరాల భూములు స్థానికులవేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారికి టీడీఆర్ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు

సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కృషి..

కూకట్‌పల్లిలోని ప్రకాశ్‌నగర్‌లో ఉన్న ఎస్సీ కుటుంబాలకు చెందిన భూముల విషయంలో నష్టపరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ప్రకాశ్‌నగర్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ట్రక్‌పార్కు వేలంపై పునరాలోచించాలి..

కూకట్‌పల్లిలోని ట్రక్‌పార్క్ స్థలాల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి పునరాలోచించాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు. ట్రక్‌పార్కు సమీపంలో దేశంలోనే అతిపెద్ద మాల్ రాబోతుందని, అక్కడే మెట్రోస్టేషన్ ఉందన్నారు. అన్ని వసతులు ఉన్న స్థలాన్ని కూకట్‌పల్లి వాసులకు ఉపయోగపడేలా క్రికెట్ స్టేడియం, పార్కులకు కేటాయించాలని కోరారు.

దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులు

- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీగా వ్యవహరిస్తోంది
- రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

రాంనగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దేశంలోని పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు, బహుళజాతి సంస్థలు భారతదేశ సహజ సంపదను దోచుకుంటున్నాయని పలువురు వక్తలు ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో కమ్యూనిస్టులను ఐక్యం చేయడానికి మనం ఏమి చేద్దాం అనే అంశంపై కోల జనార్దన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, ప్రముఖ సామాజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, కమ్యూనిస్టు జేఏసీ కో-ఆర్డినేటర్ నాగమోని చెన్నరాములు, చెరుకు సుధాకర్ తదితరులు హాజరై మాట్లాడారు. ఆదివాసీలు, రైతులు, కార్మికులను అణచివేసేందుకు రాజ్యాంగ వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలను ఉల్లంఘిస్తూ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజల మౌళిక హక్కుల కోసం ప్రాథమిక హక్కుల రక్షణ కోసం జీవించే హక్కును కాపాడుకోవడం కోసం కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకుని కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ నాయకులు గాదగోని రవి, తెలంగాణ ఉద్యమ నాయకుడు గురజాల రవీందర్‌రావు, న్యాయవాది ప్రజ్యోత్, నాయకులు మురహ, పొన్నం దేవరాజ్ గౌడ్, సతీష్‌రెడ్డి, శ్రీరాములు, సంజీవ్‌కుమార్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో అభివాదం చేస్తున్న జస్టిస్ బి.చంద్రకుమార్, కోల జనార్దన్ తదితరులు

ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై యువకుడి దాడి

- చలానా విధించి, సెల్‌ఫోన్ లాక్కున్నాడని దౌర్జన్యం

దిల్‌సుఖ్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన యువకుడిని సరూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పోలీసుల వివరాల ప్రకారం.. భరత్ అనే యువకుడు ఈ నెల 26వ తేదీన ఎల్‌బీనగర్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు బైక్‌పై వెళ్తున్నాడు. అయితే డ్రైవింగ్ చేస్తున్న భరత్ హెల్మెట్ ధరించకపోవడంతో కొత్తపేట చౌరస్తాలోని ట్రాఫిక్ సిగ్నల్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎల్‌బీనగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ అప్పారావు బైక్‌ను ఆపాడు. హెల్మెట్ ధరించకపోవడం ట్రాఫిక్ ఉల్లంఘన కింద వస్తుందని చలానా విధించాడు. బైక్ తాళాలు, సెల్‌ఫోన్ తీసుకోవడంతో కొద్ది సేపు వారిద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం వెళ్లిపోయిన భరత్ 15 నిమిషాల తరువాత తిరిగి వచ్చి కానిస్టేబుల్ అప్పారావుపై దాడికి దిగాడు. రాయితో దాడి చేయడంతో పాటు, కానిస్టేబుల్ చేతిలో ఉన్న టాబ్లెట్‌ను కూడా ధ్వంసం చేశాడు. దాడి చేసి వెళ్లిపోతున్న భరత్‌ను అక్కడే ఉన్న మరో కానిస్టేబుల్, స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన భరత్

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉషాముళ్లపూడి హాస్పిటల్ రోడ్డులోని ఎల్లమ్మ చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో నీటిలో శవం తేలాడుతూ ఉన్నట్లు స్థానికులు కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బయటకు తీశారు. 40-45 సంవత్సరాల మహిళ వారం క్రితం చనిపోయి ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. సదరు మహిళ వివరాలు తెలిస్తే కూకట్‌పల్లి పీఎస్‌లో సంప్రదించాలని ఎస్‌హెచ్‌వో సుబ్బారావు కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మన్‌కీ బాత్ వీక్షణ



ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్ నివాసంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్, ఉపాధ్యక్షుడు శివ, సంజయ్‌గౌడ్, మనోజ్ గౌడ్, దత్తాత్రేయ, వికాస్ తదితరులు వీక్షించారు.

- మియాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి)

నేడు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకొని డిసెంబరు 1న అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) కూకట్‌పల్లి శాఖ నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉదయం 7 గంటలకు రెమెడీ హాస్పిటల్ చౌరస్తా వద్ద ప్రారంభమై జాతీయ రహదారి మీదుగా రోడ్డు నంబర్-1 గాంధీ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొనాలని కోరారు.

బాలిక పట్ల అసభ్య ప్రవర్తన.. పోక్సో కేసు నమోదు

అమీర్‌పేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై ఎస్ఆర్‌నగర్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేట లీలానగర్‌లోని దాత్రి హోమ్స్ అపార్ట్‌మెంట్‌కు చెందిన రంజిత్ మోహన్ అదే అపార్టుమెంట్‌లో ఉన్న ఎనిమిదేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు. జరిగిన విషయాన్ని బాలిక ఇంటికి వచ్చి తండ్రికి చెప్పింది. వెంటనే బాలిక తండ్రి ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 25, వంకాయ 35, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 50, కాకరకాయ 32, బీరకాయ 28, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 26, చిక్కుడు కాయ 45, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 25, కీర 16, దోసకాయ 26, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 37, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 20-25, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింత పండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి తెలిపారు. ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం వరకు అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు సమస్యలుంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



కార్మిక నాయకుడు చింతల నాగరాజుకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న నిర్వాహకులు అమర్‌బాబు తదితరులు

'రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయాలి'

కుత్బుల్లాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆదర్శనగర్ ఆడిటోరియంలో డిసెంబరు 6వ తేదీన నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కార్మిక నాయకులు చింతల నాగరాజు పిలుపునిచ్చారు. దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.బుద్దాల అమర్‌బాబు, రాష్ట్రీయ దళిత సేవ జాతీయ అధ్యక్షుడు అవిజె జేమ్సులు ఆదివారం నాగరాజును కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్లాట్ యజమానులు

కబ్జాదారుల నుంచి మా ప్లాట్లను కాపాడండి

● సతీష్ సొసైటీ కె బ్లాక్ ప్లాట్స్ యజమానుల విజ్ఞప్తి

దుండిగల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామంలో 40 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన తమ ప్లాట్లలో నిర్మాణాలు చేసుకోకుండా కొందరు అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని సతీష్ సొసైటీ కె బ్లాక్ ప్లాట్స్ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 200 ప్లాట్ల యజమానులు ఆ స్థలం వద్ద ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. బౌరంపేట గ్రామంలోని సర్వే నెంబరు 259/3, 259/4, 259/5, 259/7, 260/2, 260/3 , 260/8, 261/1, 261/3, 261/4 262/8లోని భూమిని 1980, 1996 మధ్య కాలంలో సతీష్ సొసైటీ ఏర్పాటు చేసుకొని భూ యజమానుల నుంచి జీపీఏ ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. అప్పటి నుంచి ఆ ప్లాట్లు తమ ఆధీనంలోనే ఉన్నాయని, అయితే, భూముల ధరలు విపరీతంగా పెరగడంతో తమ భూములపై కన్నేసిన కొందరు తమ సొసైటీలోని వివాదస్పద వ్యక్తుల పేరు దస్తావేజులు సృష్టించి, తమ ప్లాట్లను ఆక్రమించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తామంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, తామే నిజమైన హక్కు దారులుగా తీర్పునిచ్చిందన్నారు. అయితే, ఈ మధ్య కాలంలో కొంత మంది వివాదస్పద వ్యక్తులు అధికార పార్టీ అండదండలతో మున్సిపల్, రెవెన్యూ అధికారుల సహకారంతో ప్లాట్ల యజమానులకు అక్రమంగా నోటీసులు జారీ చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



వర్క్‌షాప్‌ను పరిశీలిస్తున్న భరత్‌సింహారెడ్డి

అగ్నిప్రమాదం జరిగిన వర్క్‌షాప్ పరిశీలన

పేట్‌బషీరాబాద్, నవంబరు 30 (ఆంధ్ర జ్యోతి): అగ్నిప్రమాదం జరిగిన సన్‌రైజ్ టైర్ వరల్డ్ వర్క్‌షాప్‌ను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి ఆదివారం పరిశీలించారు. జీడిమెట్ల డివిజన్ రాఘవేంద్ర కాలనీలో గల సన్‌రైజ్ టైర్ వరల్డ్‌లో శనివారం తెల్లవారు జామున జరిగిన అగ్నిప్రమాదంలో సామగ్రి పూర్తిగా కాలిపోయిందన్న విషయం తెలుసుకున్న ఆయన స్థానిక నాయకులతో కలిసి వర్క్‌షాప్‌ను పరిశీలించారు. యజమాని వెంకట్‌రెడ్డి ప్రమాదం ఎలా జరిగింది, ఆస్తి నష్టం ఎంత ఉంటుందని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నారాయణ, సతీష్, చక్రవర్తి, ఉమాపతి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, శంకర్, యశ్వంత్, కోటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురైన మహిళ మృతి

గాజుల రామారం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురైన మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. సూరారం ఎస్ఐ. లీమా తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకకు చెందిన విజయ రాథోడ్, శీతల రాథోడ్ (23) భార్యాభర్తలు. ముగ్గురు పిల్లలతో కలిసి ఐదేళ్ల క్రితం నగరానికి వలస వచ్చి సూరారం సాయిబాబానగర్, ముత్యాల బస్తీలో నివాసముంటున్నారు. శీతల రాథోడ్ స్నానం చేసేందుకు వేడి నీళ్ల కోసం బకెట్‌లో వాటర్ హీటర్ పెట్టి, ఉతికిన బట్టలను దండెంపై ఆరేస్తుండగా, పొరపాటున వాటర్ హీటర్‌కు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురైంది. ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు అంచు నుంచి ప్రమాదకరంగా వెళ్తున్న వాహనదారుడు

రోడ్డు సైడ్‌బర్మ్‌లు లేక ప్రమాదాలు

కుత్బుల్లాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడీపీఎల్ చౌరస్తా నుంచి చింతల్, షాపూర్‌నగర్ వైపు వెళ్లే రోడ్డు సైడ్ బర్మ్‌లు లేక ప్రమాదకరంగా మారింది. ప్రధానంగా చింతల్ సాయినగర్ ఎస్‌బీఐ, బస్టాండ్ ప్రాంతంలో భూమి కన్నా రోడ్డు ఎత్తుగా వేసి సైడ్ బర్మ్(రోడ్డు అంచులు) చేయలేదు. రోడ్డు ఎత్తుగా ఉండటం వల్ల వాహనదారులు, పాదచారులు అదుపుతప్పి పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. సైడ్ బర్మ్‌లు చేయించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



బ్యాంక్ కాలనీలో రోడ్డును తవ్వేసిన దృశ్యం



వాజ్‌పాయినగర్‌లో అభివృద్ధికి నోచుకోని రోడ్డు

చక్కటి రోడ్డును కమీషన్ల కోసం తవ్వేస్తున్నారు !

● బ్యాంక్ కాలనీలో కొత్త రోడ్డు నిర్మాణం
● అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం
● అవసరమైన చోట వేయాలని సూచన

కుత్బుల్లాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం కాకుండా కమీషన్ల కోసమే పనులు చేస్తున్నారని అనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందుకు బ్యాంకు కాలనీలోని రోడ్డునే ఉదాహరణగా చెప్తున్నారు.

● పద్మానగర్ రింగురోడ్డు నుంచి సుచిత్ర వెళ్లే బ్యాంక్ కాలనీలో అద్దంలా ఉన్న రోడ్డును ప్రొక్లెయినర్‌తో తవ్వించి కొత్త రోడ్డును వేయిస్తున్నారని, వరద నీరు నిలుస్తున్నదని లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసి రోడ్డును తవ్వేస్తున్నారంటున్నారు. వరద నీటిని తరలించేందుకు కాలువ కట్టిస్తే సరిపోయేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

● ఇదే సర్కిల్‌లోని వాజ్‌పాయినగర్ నుంచి ప్రసూననగర్, వివేకానందనగర్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి దేవేందర్‌గౌడ్ హయాంలో వేసిన రోడ్డు శిథిలమైందని, కొత్త రోడ్డు వేయాలని అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యలున్న ప్రాంతాలను వదిలి అనవసరమైన చోట ప్రజాధనం వృథా చేస్తూ ఉన్న రోడ్లు తవ్వించి కొత్త రోడ్లను వేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.



అయ్యప్పస్వామి మహా పడిపూజలో పాల్గొన్న మన్నె రాజు తదితరులు

వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

షాపూర్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అయ్యప్పస్వామి ఆశీస్సుల తో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె రాజు, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ అన్నారు. గాజు రామా రం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీలో ఆదివా రం అయ్యప్ప స్వామి ద్వితీయ మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. హనుమాద్రి వినోద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన పడిపూజకు మన్నె రాజు, లక్ష్మీనారాయణ హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. పూజలో గురుస్వామి వీరారెడ్డి, కృష్ణాగౌడ్, అరుణ, శంకరయ్య, చిరంజీవి, చందు స్వామి పాల్గొన్నారు.

మన్ కీ బాత్‌తో ప్రజల్లో చైతన్యం: ఎంపీ ఈటల

పేట్‌బషీరాబాద్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం వల్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతోందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సతీష్ సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారాన్ని బీజేపీ నాయకులతో కలిసి ఈటల వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ఆవిష్కరణలు, ప్రస్తుత పరిస్థితుల గురించి తమ మనసులోని మాటలను ప్రజలతో పంచుకుంటున్నారని, వాటిని వినడం వల్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ. రాజిరెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, విఘ్నేష్, వెంకటాచలం, సరితారావు, బక్కా శంకర్‌రెడ్డి, వాసు, రావుల శేషగిరి, కృష్ణవేణి, నర్సింహ, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న ఈటల రాజేందర్, బీజేపీ నాయకులు



రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి

కాలనీల అభివృద్ధికి నిరంతర కృషి: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని వసంతా విహార్ కాలనీలో ఇటీవల రూ.24.5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీల్లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి భరత్‌సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సిద్ధిరాములు, సుధాకర్, వసంతవిహార్ కాలనీ అధ్యక్షుడు దేవేంద్రబాబు, ఉపాధ్యక్షుడు రాజేశ్వరావు, ప్రధాన కార్యదర్శి వేణు, ఝాన్సీ, చంద్రశేఖర్, వెంకట్, సోను, దీపికలు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ లేక ఇబ్బందులు

కుత్బుల్లాపూర్,నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సూరారంలోని సాయిబాబానగర్ చౌరస్తా నుంచి గండిమైసమ్మ వైపు వెళ్లే రోడ్డులోని బస్టాండ్‌లో షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.ఎండలో వేగిపోతూ బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని, ఇక్కడ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎల్లమ్మ చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం స్వాధీనం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉషాముళ్లపూడి హాస్పిటల్ రోడ్డులోని ఎల్లమ్మ చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు నీటిలో శవం తేలుతోందని స్థానికులు కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి బయటకు తీశారు. 40-45 సంవత్సరాల మహిళ వారం క్రితం చనిపోయి ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. మృతురాలి వివరాలు తెలిస్తే కూకట్‌పల్లి పీఎస్‌లో సంప్రదించాలని ఎస్‌హెచ్‌వో సుబ్బారావు కోరారు.

దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులు

● కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీగా వ్యవహరిస్తోంది
● రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

రాంనగర్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి) : దేశంలోని పెట్టుబడిదారులు, కార్పొరేట్‌శక్తులు, బహుళజాతి సంస్థలు భారతదేశ సహజ సంపదను దోచుకుంటున్నాయని పలువురు వక్తలు ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో కమ్యూనిస్టులను ఐక్యం చేయడానికి 'మనం ఏమి చేద్దాం' అనే అంశంపై కోల జనార్దన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, ప్రముఖ సామాజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, కమ్యూనిస్టు జేఏసీ కో-ఆర్డినేటర్ నాగమోని చెన్నరాములు, చెరుకు సుధాకర్ తదితరులు హాజరై మాట్లాడారు. ఆదివాసీలు, రైతులు, కార్మికులను అణచివేసేందుకు రాజ్యాంగ వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలను ఉల్లంఘిస్తూ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజల మౌలిక హక్కుల కోసం ప్రాథమిక హక్కుల రక్షణ కోసం జీవించే హక్కును కాపాడుకోవడం కోసం కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకుని కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ నాయకులు గాదగోని రవి, తెలంగాణ ఉద్యమ నాయకుడు గురజాల రవీందర్‌రావు, న్యాయవాది ప్రజ్యోత్, నాయకులు మురహ, పొన్నం దేవరాజ్‌గౌడ్, సతీష్‌రెడ్డి, శ్రీరాములు, సంజీవ్‌కుమార్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో అభివాదం చేస్తున్న జస్టిస్ చంద్రకుమార్, కోల జనార్దన్ తదితరులు

పేదల హక్కుల కోసం పోరాడేది సీపీఐనే

● మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్

నిజాంపేట , నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా బాచుపల్లి మండలంలో ఆదివారం జరిగిన సమితి సమావేశంలో కమ్యూనిస్టు యోధులను సన్మానించారు. మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీపీఐ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్, మేడ్చల్ జిల్లా సీపీఐ కార్యదర్శి ఉమామహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక అవరోధాలు వచ్చినా తట్టుకొని నిలబడి డిసెంబరు 26న 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. భారత గడ్డపై శత వసంత ఉత్సవాలు చేసుకుంటున్న సందర్భంగా కమ్యూనిస్టు యోధులకు సన్మానం చేస్తున్న బాచుపల్లి మండల సమితికి ధన్యవాదాలు తెలిపారు. సీపీఐ నిరంతరం పేద ప్రజల హక్కు కోసం పోరాటం చేస్తుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పేదలకు వేల ఎకరాల ప్రభుత్వ భూములు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. బాచుపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలను బడా బాబులు కబ్జా చేస్తున్నా పట్టించుకోని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు.. ఇళ్లు లేని పేదోడు 60 గజాల్లో ఇల్లు కట్టుకుంటే వెంటనే తొలగిస్తున్నారని ఆరోపించారు. అధికారుల దొంద వైఖరి సరి కాదన్నారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులకు మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్, సీనియర్ నాయకులు గాంధీ కె.ఏసు రత్నం, జగన్ స్టూడియో అధినేత జగన్మోహన్‌రావు, రాజేశ్వరరావు , వెంకట్ రెడ్డి తదితరులకు సన్మానం చేశారు.



సన్మాన కార్యక్రమంలో నినాదాలు చేస్తున్న సీపీఐ నాయకులు



సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న సంక్షేమ సంఘం సభ్యులు

ప్రతి ఇంటికీ సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలి

● బస్తీ సంక్షేమ సంఘ సభ్యుల విజ్ఞప్తి

గాజులరామారం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బస్తీలో నిత్యం జరుగుతున్న దొంగతనాలు, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బస్తీ సంక్షేమ సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ప్రతి ఇంటికీ వెళ్లి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. గాజులరామారం డివిజన్‌లోని బాలయ్యబస్తీలో కొన్ని రోజులుగా నాలుగు దొంగతనాలు, సెలవు దినాల్లో గంజాయి సేవించే పోకిరీల ఆగడాలు ఎక్కువ కావడంతో వాటికి చెక్ పెట్టేందుకు బస్తీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం సభ్యులతో కలిసి ప్రతి గల్లీలో తిరుగుతూ ప్రధాన కూడళ్లు, గల్లీల మూలమలుపుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం బస్తీ సభ్యులందరూ ఒకచోట చేరి, ఇప్పటికే బస్తీలో 8 సీసీ కెమెరాలు ఉన్నాయి. మరో 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, శ్యామ్ సుందర్, చిన్న ఎల్లయ్య, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.



4వ డివిజన్‌లో కాలనీవాసులతో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు వెళ్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం

● కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. జాంపేట కార్పొరేషన్ ప్రగతినగర్‌లోని 4, 23వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. తమ కాలనీల్లోని డ్రైనేజీ, రోడ్లు, పార్కుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా కాలనీల ప్రజలు కొంతకాలం క్రితం హన్మంత్‌రెడ్డిని కలిసి కోరారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి అభివృద్ధి నిధులు మంజూరు చేయించారు. ఆ నిధులతో మదర్ థెరిస్సా పార్కులో చిల్డ్రన్స్ కోసం ఆట పరికరాలు, సాయికీర్తి లే-అవుట్ పార్కు అభివృద్ధి, అండర్ గ్రౌడ్ డ్రైనేజీ పనులకు రూ. 40 లక్షలు వెచ్చించారు. అదే కాలనీలో రూ. 20 లక్షలతో రోడ్డును నిర్మించారు. రూ. 50 లక్షలతో ప్రశాంత్ గోల్డెన్ హిల్స్‌లో అండర్ గ్రౌండ్ పనులు చేయించారు. వీటన్నింటినీ ఆయా కాలనీవాసులతో కలిసి ఆదివారం హన్మంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనను శాలువాలతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి

● చలానా విధించి, సెల్‌ఫోన్ లాక్కున్నాడని యువకుడి దౌర్జన్యం

దిల్‌సుఖ్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన యువకుడ్ని సరూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పోలీసుల వివరాల ప్రకారం.. భరత్ అనే యువకుడు ఈ నెల 26న ఎల్‌బీనగర్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు బైక్‌పై వెళ్తున్నాడు. అతను హెల్మెట్ ధరించకపోవడంతో కొత్తపేట చౌరస్తాలోని ట్రాఫిక్ సిగ్నల్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎల్‌బీనగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ అప్పారావు బైక్‌ను ఆపాడు. హెల్మెట్ ధరించనందుకు చలానా విధించాడు. బైక్ తాళాలు, సెల్‌ఫోన్ తీసుకోవడంతో కొద్దిసేపు వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం వెళ్లిపోయిన భరత్ 15 నిమిషాల తర్వాత తిరిగి వచ్చి కానిస్టేబుల్ అప్పారావుపై దాడికి దిగాడు. రాయితో దాడి చేయడంతో పాటు, కానిస్టేబుల్ చేతిలో ఉన్న టాబ్లెట్‌ను కూడా ధ్వంసం చేశాడు. దాడి చేసి వెళ్లిపోతున్న భరత్‌ను అక్కడే ఉన్న మరో కానిస్టేబుల్, స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కుత్బుల్లాపూర్‌లో పెద్దపాలెం ప్రభుత్వ పాఠశాల!

కుత్బుల్లాపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని హెచ్ఎంటీ క్వార్టర్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెద్ద పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెటప్పు నిర్మించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పాఠశాలను తెలంగాణలో కట్టించడం ఏమిటని అనుకుంటున్నారా..? హెచ్ఎంటీ క్వార్టర్లలో జాతిరత్నాలు ఫేం నవీన్ పోలిశెట్టికి చెందిన సినిమా షూటింగ్ నేపథ్యంలో పాఠశాలకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించేందుకు పాఠశాల సెట్ వేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి



హెచ్ఎంటీ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన పాఠశాల సెట్